నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | జనవరి 01. 2025 | www.navatelangana.com

జనవరి 4న సోషల్ టాలెంట్ టెస్ట్

- జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సాంఘిక శాస్త్ర ఫోరం మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జనవరి 4వ తేదీన జిల్లా స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ,కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు తెలుగు ,ఇంగ్లీష్ మీడియం వారిగా ఇద్దరి చొప్పున పరీక్షకు హాజరు కావచ్చు.పరీక్ష ఉదయం 10:30 నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు గాయత్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు పూర్తి వివరాలకు 9441302084, 9948731533 నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

నవతెలంగాణలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నవతెలంగాణ రీజియన్ కార్యాలయంలో 2025 నూతన సంవత్సర వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రీజియన్ మేనేజర్ మీసాల కార్తీక్ చేతుల మీదుగా నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్, ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి ఎరుకలి పరిపూర్ణం మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో నవతెలంగాణ దినపత్రికను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సిబ్బంది, విలేకర్లు సమిష్టిగా కృషి చేయాలన్నారు.పడిపోతున్న జర్నలిజం విలువలను 2025 సంవత్సరంలో అయినా కాపాడాలని, అందుకోసం నవతెలంగాణ సిబ్బంది, విలేకర్లను కోరారు.కార్యక్రమంలో డెస్క్ ఇన్‌ఛార్జీ బుర్రి భాస్కర్, సబ్‌ఎడిటర్లు కొంకల్ ధనుంజయ,ఈరపాగ నాగరాజు, అకౌంటెట్ దిలీప్‌కుమార్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మా భూములు మాకు కావాలి

- తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి నాగన్న
- తహసీల్దార్ కు వినతి



నవతెలంగాణ -హన్వాడ

మా భూములు మాకు కావాలని తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి నాగన్న అన్నారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం వరకూ రైతులు ర్యాలీ చేశారు. ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్వాడ మండలం అమ్మాపూర్ గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 72,7371,74లో నిరుపేద రైతులు సాగు చేసుకొని బతుకుతున్నారని తెలిపారు. సుమారు 40 మంది రైతులు 45 ఎకరాలు సాగు మూడు తరలుగా సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. కోయిలకొండ మండలం అభంగపట్నం గ్రామానికి చెందిన రైతులు సుమారు 150ఏళ్లకు పూర్వం నుండి కాస్తూ చేసుకొని వ్యవసాయం చేస్తున్నారన్నారు. కానీ సుజేంద్ర అనే వ్యక్తి అక్రమంగా భూమి లో కి వచ్చి హద్దులు ఏర్పాటు చేసేందుకు హైకోర్టు నుంచి ఆర్డర్ తీసుకొని వచ్చి రైతులని బెదిరింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. చుట్టూ పక్కన ఉన్న రైతులు వారిని ఎప్పుడు చూడలేదన్నారు. వారు వ్యవసాయం కూడా చేయలేదని చెప్పడం జరిగిందన్నారు. ఈ భూమిని వారి పేరా పట్టాచేసుకవడానికి స్లాట్ బుక్ చేశారన్నారు ఇప్పటికైనా తహసీల్దార్ మాకు న్యాయం చేయాలని కోరారు. తహసీల్దార్ కిష్ట్యానాయక్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు దుస్తులు పంపిణీ



నవతెలంగాణ- బాలానగర్

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జన్మదిన సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ,ప్రభుత్వధవాఖానలో పండ్ల పంపిణి చేశారు. బాలికల గురుకుల పాఠశాలలో వాలీబాల్ నెట్ లుపంపిణి చేసిన వెంకటేశ్వర్ రెడ్డి మార్కెట్ కమిటీ చెర్మన్ గుమ్మల అశ్విని రాజేశ్వర్ రెడ్డిఆధ్వర్యంలో మంగళవారం పంపిణి పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉలకుంద నర్సింలు, మైనారిటీ మండల అధ్యక్షులు రఫీక్,కుర్వ శ్రీనివాస్, రొయ్యల సతీష్, కళ్లెం యాదయ,మాక్బుల్, నరేష్, శివ,రాఘవేదర్, మల్లేష్,అరుణ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై కుట్రలు జరుగుతున్నాయని 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఏం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. మంగళవారం సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వేపై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్వేపై అధికారులు తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముందుకు వెళ్తున్నారని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, కాశికపడి యువజన సంఘం యూత్ క్యాషియర్ కోమల్ కుమార్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ డి.ఆంజనేయులు, బీసీసమాజ్ సభ్యులు తిరుపతయ్య పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో హెట్రో కంపెనీ ఎండి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ బాలానగర్



జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి శివారులో గల దుందిపి వాగుపై ఉన్న అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప పడిపూజలో హెట్రో కంపెనీ ఎండి భాస్కర్ రెడ్డి హజరైయ్యారు. పోలేపల్లి సెజ్ లో గల హెట్రో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి. అయ్యప్ప భక్తులకు ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని భక్తిశ్రద్ధలతో ఉన్న భక్తులకు ఒకరోజు అన్నదానం చేశారు.ఆయన వెంట తిరుపతిరెడ్డి, ప్రసన్నకుమార్, రాజకుమార్, గురుస్వామి శీను, పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వెయ్యి జరిమానా రెండు రోజుల జైలు.

నవతెలంగాణ - నవాబ్ పేట

మండల కేంద్రంలో 28 తేదీన నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ కారూర్ గ్రామానికి చెందిన లోక్రేవు నర్సింలు తండ్రి లక్ష్మయ్యను జిల్లా కోర్టులో హాజరు పరిచగా మహబూబినగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శశిధర్ ముందు ప్రవేశపెట్టగా 2 రోజుల జైలు శిక్ష, 1000/- రూపాయల జరిమానా విధించారని ఎస్సై విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వెయ్యి జరిమానా రెండు రోజుల పాటు జైలు శిక్ష ఉంటుంది అని సూచించారు.మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వద్దని యజమానులకు సూచించారు.

స్వస్తి 2024

స్వాగతం 2025

- ఆశలు చిగురించాలి
- కొత్తఏడాదిపై ఆసక్తి చూపుతున్న యువత
- విద్యా, ఉద్యోగ, వ్యాపార, మహిళా సాధికారిత ఏర్పడాలని కోరిక

తెలంగాణ ప్రభుత్వం పారదర్శకత పాటించాలి



నూతన సంవత్సరంలోనైనా తెలంగాణ ప్రభుత్వం పారదర్శక పాలన అందివ్వాలి.ఏడాది పూర్తయినా ఇచ్చిన హామీలో సంపూర్ణంగా ఏదీ అమలు కాలేదు.వృద్ధులకు ఫించన్, వ్యవసాయ కూలీలకు ఆర్థిక సహాయం అందిస్తే.. పార దర్శక పాలన అవుతుంది.

ఎ. రాములు ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

మహిళలకు మంచి జరగాలి :గీత ఐద్వా రాష్ట్ర నాయకులు



2025లో ఈ జిల్లా మహిళాలోకానికి మంచి జరగాలి. పురుషాధిక్యత సమాజంలో మహిళలకు అవమానాలు తప్పడం లేదు. మహిళలపై దాడులు జరిగినప్పుడు పోలీసులు, ప్రభుత్వం ఉదాసీన వైఖరి మానాలి. రాజ్యాంగ హక్కులను కాపాడాలి.మహిళలను సాధికారిత వైపు నడిపించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.



2024కు స్వస్తి పలికి 2025 కొత్త ఏడాదికి జిల్లా ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. ఆశలు చిగురించాలని విద్యా ఉద్యోగులు తమ లక్ష్యం నెరవేర్చుకోవాలన్న తపనతో పట్టుదలతో ఆసక్తి చూపుతున్నారు.2024లో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని కష్టనష్టాలను ఓర్చుకొని విజయతీరాలకు చేరుకున్నారు. అదే రెట్టింపుతో 2025 సంవత్సరంలో ప్రజల జీవితాలలో మార్పులు రావాలని పలు రాజకీయ సామాజిక మహిళలు, విద్యార్థులు కోరుతున్నారు. ఇటు ప్రభుత్వం అటు పకృతి వెనకబడిన జిల్లాకు అన్ని విధాలుగా సహకరించాలని మనుస్పూర్తిగా కోరుకుంటున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కొత్తఏడాదిలో ప్రజలకు ఉత్తమ పథకాలు అందుతాయి



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఏడాదిలో ఉత్తమ పథకాలు అందించడానికి కృత నిశ్చయంతో ఉన్నది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని కోరుతున్నాను. నిజమైన లబ్ధిదారులకు అందజేయడం ద్వారా బలహీన వర్గాల వారిని మరింత బలోపేతం చేయాలని మనుస్పూర్తిగా కోరుకుంటున్నాను. కలలను నిజం చేస్తున్నాం.

కే. రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే నాగర్‌కర్నూల్

దేశ భవిత యువతపై ఆధారపడి ఉంది.



ముఖ్యంగా దేశ భవిత యువతపై ఆధారపడి ఉంది. యువత నిర్వీర్యం అయితే దేశం సంక్షోభంలో పడుతోంది. ముఖ్యంగా విద్యా, ఉద్యోగ రంగాలలో వీరు రాణించాలి. వీరిలో నిగూడమై ఉన్న ప్రతిభను వెలికి తీయాలి.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,
ఐక్యతా పౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ

2025లో ప్రజలకు న్యాయం జరగాలి



తెలంగాణలో అధికారం మారడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. 2025లో నైనా ప్రజలకు న్యాయం జరగాలి. ముఖ్యంగా ఖరీఫ్ పోయి రబీ వస్తున్నా..బరోసా ఇవ్వడం లేదు.

చెర్లకోల లక్ష్మారెడ్డి ,మాజీ మంత్రి జడ్చర్ల

కొత్త ఏడాదిలో పేదలకు మంచి అవకాశాలు రావాలి.



కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదు. వీరికి 2025లోనైనా న్యాయం జరగాలని కోరుకుంటున్నాను.బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం వైపు అడుగులు వేసే విధంగా 2025లో జిల్లా ప్రజలు చైతన్యం కావాలి.

పృధ్వీ, బీఎస్పీ జిల్లా నాయకులు

విద్యుత్తు రంగాన్ని కాపాడుకుందాం





నవ తెలంగాణ మహబూబ్ నగర్

విద్యుత్తు రంగాన్ని కాపాడుకుందాం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఎస్ ఈ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక వినాశకర విధానాల అవలంబిస్తుందని వారు అన్నారు.విద్యుత్తు రంగంపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడి అందుకు తార్కరణమన్నారు.ఈ కాలంలోనే చండీగడ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో డిస్కాంట్ లను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలుపెట్టాడని, దాదాపు అన్ని రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా దొడ్డిదారిన ప్రైవేటీకరించే ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు.,పవర్ గ్రీ డ్స్ సబ్‌స్టేషన్ లను గంప గుత్త గా అవుట్సోర్సింగ్ చేయమని ఆదేశాలు జారీ అయ్యాయని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల అమలు సహా అన్ని కాంట్రాక్టులు ఆదానికే కట్టబెడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్తు రంగా కార్మికులు విరోచితమైన పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్న మాట్లాడుతూ 2024 నవంబర్ 22న ప్రభుత్వం అనుమతి లేకుండా ఈ ఈడి కంపెనీకి, ఎల్‌ఓఐ చేయడం నిరసిస్తూ కార్మికులు ఆందోళన ఉధృతం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం డిసెంబర్ 5న రాత్రి పూట ఆందోళన చేస్తున్న కార్మికుల మీద ఎస్మా చట్టాన్ని ప్రయోగించిందని. డిసెంబర్ 6న కార్మికుల విద్యుత్తు కార్యాలయం ఎదుట రోజంతా భారీ ధర్నా నిర్వహించి ఎస్మా చట్టాన్ని ధిక్కరించాలని విద్యుత్ కార్మికుల పోరాటానికి భవనిర్మాణ కార్మికులు సంఘీభావంగా ఉద్యమిస్తారని తెలిపారు . సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ఆగ్ర, వారణాసి, డిస్కొంట్లను ప్రైవేటుకరించే ప్రయత్నాలు మొదలయ్యాయని. ఉత్తరప్రదేశ్లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కార్మికుల ఆందోళనకు అవకాశం లేకుండా చేయడానికి ముందుగానే ఏ స్మ చట్టాలు ప్రయోగించిందన్నారు. అయినప్పటికీ నల్ల చట్టాలను ధిక్కరించి పెద్ద ఎత్తున కార్మికులు ,ఇంజనీర్లు వివిధ కేటగిరీల ఉద్యోగులు లక్నోలో భారీ ప్రదర్శన ధర్నా ఆందోళన చేపడుతున్నారని వారి పోరాటానికి సిఐటియు సంఘీభావంగా నిలబడుతుందన్నారు. విద్యుత్ పోరాట విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇందులో హమాలీ సంఘం నాయకులు ప్రెసిడెంట్ సాయిలు, బాలనాగయ్య, నాగన్న ,సింహాద్రి, బాలస్వామి, పెద్ద శీను చిన్న ,శీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : విద్యుత్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య అన్నారు. సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ డీఈ ఆఫీసులో కరపత్రాలు పంపిణీ చేసి కార్మికులతో కలిసి పోరాడుతున్న ఎలక్ట్రిసిటీ కార్మికుల మద్దతుగా నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మోడీ నాయకత్వంలో గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక వినాశకర విధానాలను అవలంబిస్తున్నదన్నారు. ఈ మధ్యకాలంలోనే చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డిస్కములను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయని గుర్తుచేశారు. పవర్ గ్రిడ్ సబ్ స్టేషన్ లను గంప గుత్తగా ఔట్సోర్సు చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.పునరుత్పత్తి ఇంధన సరఫరా కాంట్రాక్టులు చేజిక్కించుకొని అధిక ధరలకు విద్యుత్తును అమ్మ చూపుతున్న అదానీ లంచాలు ఇచ్చి మరీ కాంట్రాక్టులు పొందాడని వారు విమర్శించారు.చండీగఢ్ ,ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో విద్యుత్తు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలిపారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ పాల్గొని మద్దతు తెలిపారు ఇందులో శ్రీనివాసులు, శంకర్, జాంగిర్ మహబత్ భాష ,జంగయ్య తదితరులు పాల్గొన్నారు

దరఖాస్తు కోడికరించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్‌సి కులాల ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. మంగళవారం షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఎస్సీ కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణపై దరఖా స్తులను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు, ఉద్యోగ ,విద్య, రాజకీయ,ఆర్థిక రంగంలో ఎస్సీ,కులాలు ఏ విధంగా లబ్ధి పొందుతున్న అంశాలు,స్థితిగతుల పై క్షుణ్ణంగా పరిశీలన, అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ వ్యక్తిగతంగా గాని, సంఘాలు గాని ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా తమ వినతులు సమర్పించాలని కోరారు. ఇదివరకు హైద్రాబాద్ రంగారెడ్డి, సంగా రెడ్డి, నల్గొండ, వరంగల్,కరీంనగర్ తదితర జిల్లా లలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిం దని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు హైదరాబాద్‌లో నేరుగా కమిషన్‌కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని తెలిపారు. కాగా షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహి ంచిన బహిరంగ విచారణలో 160 మంది వ్యక్తిగతంగా,కులసంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం చైర్మన్ మహబూబ్ నగర్ పట్టణంలోని 11వవార్డు పాత పాలమూరు ఎస్సీ కాలనీ సందర్శించి అక్కడి వీధుల వెంట కాలినడక న పర్యటించి ఎస్సీ కాలనీ వాసుల తో మాట్లాడి వారి స్థితి గతులు, ఇతర విషయాలు తెలుసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.సి.కులాల సంఘాలు నుండి అంద చేసిన వినతులు స్వీకరించారు కాగా ఎస్సీసి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సుదర్శన్ లు స్వాగతం పలికారు.వీరి వెంట రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, రాష్ట్ర కార్యాలయం సుపరింటిండెంట్ సజ్జన్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ నవాబ్ పేట



మంగళవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మార్కెట్ చైర్మన్ హరలింగం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధుశ్యంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల నేత జడ్చర్ల ఎమ్మెల్యేగా మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వచ్చే నాలుగేళ్ల పాటు మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తారని అన్నారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రంగారావు దుశ్యంత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ హరలింగం, వైస్ చైర్మన్ తులసి రాంనాయక్ ,వెంకటేష్ గౌడ్, భూపాల్ రెడ్డి ,నీల్య నాయక్ ,భాస్కర్ నాయక్ ,జగన్మోహన్ రెడ్డి మీనాక్షి ,పద్మమ్మ ,బంక మల్లేష్ యాదవ్ ,రమేష్ గౌడ్, రాము, ఆనంద్, హజహర్ అలీ కోట్ల రాజేష్ ,శ్రీహరి, కొల్లి నర్సింహులు, బంక వెంకటయ్య, రవిందర్ రెడ్డి శంకర్ నాయక్, బక్క బాలయ్య, శివకుమార్, శ్రీనివాస్‌యాదవ్, ప్రేమ్ కుమార్ నాయక్ ,సురేష్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు బంక అంజనేయులు, చిర్ప సత్యం ,నీలకంఠ రాజశేఖర్, సురేష్ గౌడ్ ,వెంకటేష్ యాదవ్ ,నర్సింహులు, ఉన్నారు.

షెడ్యూల్ కులాల ఉపకులాల వర్గీకరణ కమిషన్ చైర్మన్ కు వినతి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం జిల్లాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల విచారణ కమీషన్ చైర్మన్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ కి మంగళవారం అర్‌అండ్ అతిథి గృహం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాకు చెందిన దళిత,కుల,సామాజిక సంఘాల నాయకులు సమస్యలపై విన్నవించుకున్నారు.ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా కొన్ని సంఘాలు నాయకులు వ్యతిరేకంగా మరికొన్ని సంఘాల నాయకులు వినతి పత్రాలిచ్చారు. ఉమ్మడి జిల్లా లో ఎస్సీలలో మాదిగ జనాభా 90శాతం ఉందన్నారు. రాష్ట్ర జనాభా ప్రకారం వర్గీకరణ చేస్తే ఉమ్మడి జిల్లాకు కు తీవ్రమైన అన్యాయం జరుగుతోందన్నారు. కొన్ని సంఘాల నాయకులు ఆయన దృష్టికి తీసుకుపోయారు. జిల్లాల వారీగా ఏబీసీడీ వర్గీకరణ చేస్తే జనాభా నిష్పత్తి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 2024 కులగణన లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఏబీసీడీ వర్గీకరణ శాస్త్రీయ పద్ధతిలో జరగడం లేదని కొన్ని సంఘాల నాయకులు ఆయనకు వినతి పత్రాలిచ్చారని గుర్తుచేశారు.

లైంగికంగా వేధిస్తున్నారని పోలీసులను ఆశ్రయించిన మహిళ.

నవతెలంగాణ- నవాబ్ పేట..

తనను లైవ్ లింకీకంగా వేధిస్తున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై విక్రంప్రకారం మరికల్ గ్రామానికి చెందిన లక్ష్మమ్మ భర్త నర్సింలు అదే గ్రామానికి చెందిన ముసలి నరసింహులు అతని కొడుకు ఇద్దరు కలిసి తనను స్నానం చేస్తున్న సమయంలో అతని ఫోటోలు ఫోన్లో స్పందించి మనకు చూపించి తనతో లైంగికంగా ఇబ్బంది పేడుతున్నారని తెలిపారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

నవతెలంగాణ- నవాబ్ పేట..

ద్విచక్ర వాహనం పోయిందని పోమాల గ్రామానికి చెందిన రామచంద్రయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తన పొలం పక్కన రోడ్డుపై పెట్టి ఉదయం 8 గంటల సమయంలో వాకింగ్ చేయడానికి వెళ్లగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించకపోయారని తెలిపారు. ఎక్కడ వెతికినా కనబడటం లేదని తన వాహనం యాక్టివా టీఎస్ 06ఎఫ్ఈ1297 గల వాహనం ఆచూకీ కనిపెట్టాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కేసు నమోదు చేసి వాహనం ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు

శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేయనీయడంలేదు.

నవతెలంగాణ -నవాబ్ పేట..

స్మశాన వాటికలో అంత్యక్రియలు చేయనియడం లేదని పోలీసులను కారూరు గ్రామస్తులు ఆశ్రయించారు. సంబంధించిన వివరాల ప్రకారం కారూర్ గ్రామానికి చెందిన ముకుందం రైతు. ఆ గ్రామంలో సర్వేనెంబర్ 45 లో తమ భూమిలో తరచూ రెండు వందల సంవత్సరాల పాటు బొందలు పెట్టే వారమని తెలిపారు. అదే పొలంలో గత మూడు నెలలుగా తమ పాలివారు బొందలు పెట్టడం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్సై విక్రం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి దేశంలోనే పవిత్రమైనది : ఎంఈఓ

నవతెలంగాణ -నవాబ్ పేట



ఉపాధ్యాయ వృత్తి దేశంలోనే అన్ని వృత్తుల కన్నా పవిత్రమైనదని ఎంఈఓ నాగ్యనాయక్ అన్నారు.మంగళవారం లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులుగా పనిచేసిన నర్సింలు పదవీ విరమణ సన్మా నోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు నర్సింలు సోషల్ సబ్జెక్టు పై విద్యార్థులకు తన విద్యార్థులను నేర్పి నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే కీలకమైన వృత్తిలో భాగస్వాములు అయినందుకు హర్షించదగ్గ విషయమన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయ బృందం.శాలువా చారి, జయరాజ్, అయూబ్ రతన్ సింగ్ ,రామేశ్వర్ శ్రీదర్ ,రవిందర్ ,రాజ శేఖర్ ,సమీయుద్దీన్ ,నాగమణి ప్రవీణ్ గౌడ్ ,ఈశ్వర్ ,రాధిక చైర్మన్ గ్రామపెద్దలు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామి ఊరేగింపు.

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు., ఆత్మకూరు పట్టణం లో మంగళవారం పట్టణ సమీపంలో గల మల్లాపురం దేవాలయంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవంగా మల్లాపురం దేవాలయం నుండి ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన వీధిలో ఉండగా ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా భక్తి పాటలతో,చెక్కభజనలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వర్గీకరణ తో మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం

- కమిషన్ సభ్యులు హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ .జస్టిస్ శామీం అత్తారు

నవతెలంగాణ- పెబ్బేరు



వర్గీకరణ తో మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయమని కమిషన్ సభ్యులు హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ .జస్టిస్ శామీం అత్తారు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అధ్యయనం విచారణ కొరకు ఏక సభ కమిషన్ ను నియమించారు. అందులో భాగంగా బుధవారం కమిషన్ సభ్యులు హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ .జస్టిస్ శామీం అత్తారు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు ఎస్సీ వర్గీకరణ విచారణకు హాజరైన సందర్భంలో వివిధ మండలాల, నుంచి జిల్లాల నుంచి, ఆయా దళిత సంఘాలు ,ప్రజాప్రతినిధులు ఎస్సీ సామాజిక వర్గానికి వర్గీకరణ అవసరమన్నారు. పెబ్బేరు మండలం తరుపున నాయకులు పెద్దింటి వెంకటేష్ , ఎద్దుల సాయినాథ్ రంగాపూర్, కురుమూర్తి లెక్చరర్ గుడిసె మొగులయ్య . విజయ్ మోహన్ సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ గంధం నాగరాజు అభిప్రాయాన్ని కమిషన్ ముందు వెల్లడించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ పెబ్బేర్

శ్రీరంగాపురం మండల పరిధిలోని కంబల్లాపురం గ్రామంలో వడ్ల వెంకటయ్య మంగళవారం అనారోగ్యంతో మరణించారు.విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మేఘ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డిని ఆదేశించారు.వెంటనే స్పందించిన బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబానికి మెఘన్న చేయుతగా ?5000/- ఆర్థిక సాయం మల్లేష్ చేతుల మీదుగా అందించారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మల్లేష్, కృష్ణయ్య, నాగేష్, భాస్కర్, ఉదయ్, వెంకటయ్య, మేకల రాజకుమార్ తదితరులు ఉన్నారు.

4న వనపర్తికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాక

- వెల్లడించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

జనవరి 4వ తేదీన వనపర్తి నియోజకవర్గం పరిధిలోని గోపాల్పేట, రేవల్లి మండలాలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించ నున్నారని అనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 4వ తేదీ శనివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు రేవల్లి మండల పరిధిలోని తల్పునూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం గోపాల్పేట మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట, రేవల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు, వనపర్తి,పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అన్ని మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, వ్యవసాయ అనుబంధ సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టి, బీ సీ మైనార్టీ సంఘాల నాయకులు, ఎన్ఎస్‌యూఐ విభాగం నాయకులు, మహిళా సంఘాల అధ్యక్షురాలు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ పెబ్బేరు

శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలోని మౌలికవసతులను,మధ్యాహ్న భోజన సౌకర్యాలను పరిశీలించారు. ఈ పర్యటన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో మండల కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లకు నాణ్యమైన చదువు భోజనం అందించడం జరుగుతుందన్నారు. అని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత ఇటీవల పాఠశాలకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇ కార్యక్రమంలో శ్రీరంగపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల సెల్ వైస్ ప్రెసిడెంట్ కురుమన్న, నాగసానిపల్లి గ్రామ ప్రాతమిక పాఠశాల మాజీ విద్య కమిటీ అధ్యక్షులు విష్ణువర్ధన్ నాయుడు, గ్రామ యువజన నాయకులు గొల్లవాలా పరుశురాముడు, కిరణ్,, వీర బ్రహ్మం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.



విద్యుత్‌రంగ ప్రైవేటీకరణను ఆపాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవ తెలంగాణ- వనపర్తి

విద్యుత్ రంగ ప్రైవేటీకరణను ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. విద్యుత్తు కార్మికుల పోరాట సంఘీభావ దినం లో భాగంగా వనపర్తి సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ విద్యుత్ రంగ ప్రవేటికరణను ఆపా లన్నారు. చండీగఢ్ విద్యుత్తు కార్మికులపై ఏస్మాని ఎత్తివేయాలన్నారు. విద్యుత్తు జనరేషన్ ,ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించరాదన్నారు.విద్యుత్ చట్ట సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకుందామన్నారు. దేశంలో కార్మికులు, ఇంజనీర్లు ఐక్య పోరాటానికి అండగా నిలబడదామని మంగళవారం సంఘీభావ దినం పాటిస్తున్నామన్నారు. కేంద్రంలో మూడోసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజావ్యతిరేక, వినాశకర విధానాలను అవలంబిస్తుందన్నారు. విద్యుత్ రంగంపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దాడి ఇందుకు ప్రబల తార్కానమన్నారు. ఈ కాలంలో చండీగఢ్ ,ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో డిస్కములను ప్రైవేటుకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి. దాదాపు అన్ని రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా దొడ్డిదారిన ప్రైవేటుకరించే ప్రయత్నాలు పవర్ గ్రిడ్ సబ్ స్టేషన్ లను గంపగుత్తగా అవుట్సోర్సింగ్ చేయమని ఆదేశాలు జారీ అయ్యాయి. పునరుత్పత్తి ఇందన సరఫరా కాంట్రాక్టులు చేజిక్కించుకో నీకే అధిక ధరలకు విద్యుత్తు అమ్మ చూపుతున్న ఆదాని లంచాలు ఇచ్చి మరీ ఈ కాంట్రాక్టులు దక్కించుకున్నాడు. అన్న ఆరోపణలు వెలుగు లోకి వచ్చాయి .అయినప్పటికీ స్మార్ట్ మీటర్ల అమలు సహా అన్ని కాంట్రాక్టులు ఆదా నీకే కట్టబెట్టారు. విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకరించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా విద్యుత్ రంగ కార్మికులు విరోచితమైన పోరాటం చేస్తున్నారు. నేడు చండీగఢ్ విద్యుత్ కార్మికులు ఉత్తరప్రదేశ్ విద్యుత్తు రంగ కార్మికులు ఈ పోరాటంలో అగ్ర భాగాన ఉన్నారు. 2003 విద్యుత్తు చట్టానికి బలవంతంగా మార్పులు చేయడానికి ప్రయత్నించినప్పుడు కూడా చండీగఢ్ విద్యుత్తురంగ కార్మికులు సమరశీలంగా పోరాడారు. ఆ వారసత్వాన్ని నేటికి కొనసాగిస్తున్నారు. చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికుల పోరాటానికి సిఐటియు అండగా ఉందని తెలిపారు టెండర్ ధర అన్ని విధాల అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా 174 కోట్లకు వేలంపాట పెట్టారు. సమస్త భూములను ఆస్తులను నెలకు ఒక్క రూపాయి అద్దె చెల్లించి వాడుకోవడానికి అనుమతిస్తున్నారు. దీన్ని తీవ్రంగా కార్మిక సంఘాలు ఇంజనీరింగ్ సంఘాలు పెద్ద ఎత్తున ప్రతిఘటిస్తున్నారు. దానికి సీఐటీయూ అండగా ఉంటుందని తెలిపారు. 2000లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విద్యుత్ పోరాటం రామకృష్ణ బలిదానంతో 24 సంవత్సరాలు విద్యుత్ రంగం జోలికి రావడానికి వెనుకడుగు వేస్తున్నారని తెలిపారు.

అయితే ఈరోజు కేంద్రంలోని బీజేపీ నాయకత్వం లోని ప్రభుత్వమే రాష్ట్రాలను ఒత్తిడి చేస్తున్నదన్నారు. విద్యుత్ చట్టం 2003 మార్పులు చేయడానికి గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న ప్రయత్నాన్ని కార్మికులు, ప్రజలు నిలువరిస్తున్నారు. విద్యుత్ రంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న కార్మికులు, ఇంజనీర్లకు మద్దతుగా నిలబడాలని దేశవ్యాప్తంగా సంఘీభావం ప్రకటించాలని సీఐటీయూ, అఖిలభారత కమిటీ పిలుపునిచ్చిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు,(సిఐటియు అను బంధ సంఘం)తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శి గిరిబాబు, సిఐటియు నాయకులు రాములు, రాంచందర్, రామకృష్ణ, బాలస్వామి, కడుకుంట్ల రాములు, నాగేషు, రమేష్ , నాగన్న , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డికోపుల మహేష్



నవతెలంగాణ- వనపర్తి

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కే రాములపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డికోపుల మహేష్ డిమాండ్ చేశారు. ముందుగా వనపర్తి జిల్లా డిఇఓ మహమ్మద్ అబ్దుల్ ఘని గారికి వినతిపత్రం ఇచ్చారు. ఆ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డికోపుల మహేష్ మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని పాఠశాలకు రావడం జరిగిందన్నారు. స్కూల్ ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను కూర్చోబెట్టి లెక్కలు అడిగారు. సరిగ్గా చెప్పక పోవడంతో విద్యార్థిని పక్కకు నిలబెట్టాడు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ విద్యార్థుని కాలనీతో తన్నాడని కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి భక్తులు వచ్చి విధి నిర్వహణలో ఉన్న ప్రధానోపాధ్యాయులు కే రాములు పైదాడి చేశారు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ అతని బట్టలు చించి వేసి దాడికి పాల్పడారని తెలిపారు. అనంతరం అక్కడే పిటి సార్ కోర్టు వేసుకొని ఆ ప్రజలందరి దాదాపు 50 మంది సమక్షంలో సభ్య సమాజం తలదించుకునేలా ప్రధానోపాధ్యాయుడి చెత విద్యార్థి కాళ్లు మొక్కించారని తెలిపారు.ఇది మత ఉన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్యకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్, గిరిజన సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిచో ప్రజా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని వీడియో ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి మల్లెపు నరసింహ, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు శివశంకర వరప్రసాద్ పాల్గొన్నారు.

ఎంపీడీవో పదవి విరమణ కార్యక్రమం



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం స్థానిక మండల అభివృద్ధి అధికారి బి సుజాత మంగళవారం పదవి విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ పరంగా సమేత సంబంధాన్ని తెలియపరిచారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఎంపీడీవో కార్యక్రమంలో సన్నిహిత్యాన్ని తెలిపారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న సుజాత మాట్లాడుతూ..43 సంవత్స రాలు ఉద్యోగ సేవ చేసినట్లు తెలిపారు. మొదటగా జూనియర్ అసిస్టెంట్ నుండి మండల అభివృద్ధి అధికారిగా ప్రమోషన్ లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందుతున్నట్లు చేరుకున్నారు. ఉద్యోగ పరంగా విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈఓ రామలక్ష్మారెడ్డి, ఎంపీఓ శ్రీరాంరెడ్డి, మండల విద్యాధికారి బాలరాజు,అమరచింత మండలం విద్యాధికారి భాస్కర్ సింగ్, వివిధ మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు ,సిబ్బంది కుటుంబ సభ్యులు పెద్ద కుమారుడు రమేష్, బంధువులు బోరింగ్ శ్రీనివాస్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలగకుండా జరుపుకోవాలి: ఎస్సై

నవ తెలంగాణ -ఊట్కూర్



ప్రజలకు నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రజలు మరొకరికి ఇబ్బంది కలగజేయకుండా చేసుకోవాలి. ఎస్సై కృష్ణంరాజు మంగళ వారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు ఏ గ్రామంలో కూడా డీజేలు పెట్టడానికి అను మతి లేదని. రోడ్ల మీద ప్రజలకు ఇబ్బంది కలిగ చేసే విధంగా కేకులు కట్ చేయవద్దని సూచించారు. రోడ్డుపై ప్రయాణం చేసే ప్రయాణికులకు వాహనాలు అడ్డు పెట్టి వారికి విషెస్ చేయవద్దు ప్రయాణికులకు ఇబ్బంది కలగజేయ వద్దన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దు తాగి వాహనం నడిపినచో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి కేసులు నమోదు చేయటం జరుగుతుందన్నారు ముఖ్యంగా మహిళలకు వృద్ధులకు చిన్న పిల్లలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించవద్ద ని ఆయన సూచించారు.

ఘనంగా దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- ఆత్మకూరు.,

అమరచింత పట్టణంలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అమరచింత నీటి ఎత్తిపోతల సంఘం లిఫ్ట్ అధ్యక్షురాలు సౌజన్య రెడ్డి స్వగృహ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లిఫ్ట్ అధ్యక్షురాలు సౌజన్య రెడ్డి అమరచింత మున్సిపాలిటీ చైర్మన్ మంగమ్మ నాగభూషణ్ పుర ప్రముఖుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం మహబూబ్ నగర్ పట్టణంలోని డాక్టర్ శ్యాముల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ వైద్య బృందం నైతృత్వంలో అమరచింత తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను బాధితులకు అందజేశారు. దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, చికిత్స పొందుతున్న బాధితులకు దుప్పట్లు పండ్లు బ్రెడ్లు అందజేశారు.అలాగే వృద్ధులకు దుప్పట్లు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు స్వీట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు రాజేందర్ సింగ్, ఎస్ ఏ రాజు మెర్వరాజు , దేశాయి ప్రకాష్ రెడ్డి ,సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం



పాషా , క్యామ భాస్కర్, మహంకాళి విష్ణు నరసింహులు గౌడ్ ,వెంకట్ రెడ్డి ,మార్క్ వెంకటయ్య, తాటికొండ రమేష్ , శ్యామ్ బాలరాజ్ షేక్ ,హైమద్ మహేందర్ రెడ్డి, ఐరాం రెడ్డి శ్యాంసుందర్ ,అర్జున్ ఎన్ అలీ డీసీ పురుషోత్తం నయర్ , డిఎంఆర్ ఆసుపత్రి సిబ్బంది, యూనియన్ బ్యాంక్ సిబ్బంది పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతో-ఇంటింటా సౌభాగ్యం

కాంగ్రెస్ పార్టీ మాద్వార్ గ్రామ అధ్యక్షులు బుడబోయి బాలు

నవతెలంగాణ- మక్తల్

ఇందిరమ్మ రాజ్యంలో.ఇంటింటా సౌభాగ్యాలు కలుగుతాయని కాంగ్రెస్ పార్టీ మాద్వార్ గ్రామ అధ్యక్షులు బుడబోయి బాలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణపేట జిల్లా మక్తల్ మండల్ మాద్వార్ గ్రామంలో ఎనిమిద వ వార్డు కేంద్రంలోని కొనసాగుతున సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న మద్వార్ సర్వే అధికారులతో బుడబోయి బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇల్లు లేని నిరుపేదలు ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజేష్ ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే చేపట్టడం జరుగుతుందని, ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంట్ బిల్లు, ఇంటి స్థలం పేపర్లు తగిన వివరాలు పంచాయతీ కార్యదర్శి కి అందజేయాలని బుడబోయి బాలు కోరారు. ప్రజలు



అధికారులకు సహకరించి సర్వేని విజయవంతంగా చేయాలని కోరారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని అన్నారు

ఆంగ్ల సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలి..

- మద్యం సేవించవద్దు.. అనర్థాలు కొని తెచ్చుకోవద్దు.
- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి.



నవతెలంగాణ - ఊరుకొండ

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపు కోవాలని.. డిసెంబర్ 31 రాత్రి మద్యం సేవించి అనర్థాలు కొని తెచ్చుకోవద్దని.. నూతన సంవత్సరంలోకి అడుగుతున్న తరుణంలో రోడ్లపైకి వచ్చి ప్రమాదాల బారిన పడకూడదని ఊరుకొండ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూ నూతన ఉత్తేజంతో ఎన్నో జ్ఞాపకాలు, మరెన్నో మధుర స్మృతులు, మిగిల్చి వెళ్తున్న 2024 సంవత్సరం ముగింపు కేవలం మార్పు కాకుండా మీ జీవితంలో కొత్త అధ్యాయానికి ఆరంభమై ఉండాలని ఆశిస్తూ గడిచిన సంవత్సరంలోని కష్టాల నుంచి నేర్చుకున్న పాఠాలు, గుణపాఠాలు మీ భవిష్యత్తుకు వెలుగుల ప్రేరణ కావాలని కోరుకుంటూ రాబోయే సంవత్సరం నీ జీవితం ప్రేమ మరియు ఆనందంతో నిండి ఉండాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరపు చివరి రోజుకు వీడ్కోలు చెబుతూ రాబోయే కొత్త సంవత్సరంలో మీకు అంత మంచే జరగాలని, కష్టాలెన్నైనా సరే రాని, సవాళ్లెన్ని నా సరే ఎదురవనీ... కలిసి నిలుద్దాం, కలబడుదాం, గెలుద్దాం... ఈ సంవత్సరం మీకు అప్రతిహతమైన గెలుపునందించే సంవత్సరం కావాలని తెలియజేస్తూ క్యాలెండర్లో మారిపోతున్న తేదీలు, గడిచిపోతున్న సంవత్సరాలు నేర్పించేది ఒక్కటే జీవితంలో ఏదీ శాశ్వతం కాదు అని అన్నారు.కావున అందరితో కలిసి మెలిసి ఎలాంటి కుల మత ధనిక భేదాలు చూపకుండా ఆప్యాయలతో మెలగాలని గతంలో చేసిన తప్పిదాలను మళ్లీ చేయకుండా మీ గుండెల్లో మంచి జ్ఞాపకాలతో 2024 కి వీడ్కోలు చెప్పి, మరిన్ని విజయాల కోసం 2025 నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టండి అని అన్నారు. ప్రతి ఇల్లు ఆనంద నిలయమై సుఖ సంతోషాలతో నిండి ఉండాలని మనసారా కోరుకుంటూ ఊరుకొండ మండల ప్రజలకు ముందుగా 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
బుధవారం | జనవరి 01, 2025 | www.navatelangana.com

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖ సంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రారంభానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆంగ్ల నూతన సంవ త్సరం-2025లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, ఆశలు, ఆశయాలతో ముందుకెళ్ళాలని కోరారు. మంగళవారం తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం 2025 జిల్లా ప్రజలు అందరికి సంతోషం ఇవ్వాలని, కొత్త సంవత్సరంలో ప్రజలందరి కలలు నెరవేరాలని.. ప్రకృతిలో ఉన్న అందాన్ని.. సున్నితమైన భావాలను అందమైన మనస్సును హత్తుకొనేలా నూతన సంవత్సరంలో మాత్రమే కాకుండా ప్రతినిత్యం.. జీవితాంతం ఆస్వాది స్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. అలాగే గత సంవత్సరం కంటే ఈ సంవత్స రం మరింత ఉన్నతాశయాలను ఏర్పర్చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రభుత్వం నిబంధనలు పాటిస్తూ కొత్త సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్లు శుభ్రం చేసి సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

సమగ్ర శిక్షా ఉద్యోగులు చీపిర్లతో రోడ్లను శుభ్రం చేసి నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మెలో భాగంగా 22వ రోజు మంగళవారం నాగర్‌కర్నూల్ పాత కలెక్టరేట్ నుంచి పోలీస్ స్టేషన్, అంబేద్కర్ చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డు ఊడ్చి వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులతో కలిసి పురుషులు కూడా చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ, జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళి, ఉమాదేవి, లలిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత 22 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిన్న రాష్ట్రస్థాయి ఉద్యోగులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయని, ఎలాంటి హామీ ఇవ్వలేదని, సమ్మె కొనసాగుతుందని, ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చాలీచాలని వేతనా లు, ఉద్యోగ భద్రత లేకపోయినా ఏళ్ల తరబడిగా విధులు నిర్వర్తిస్తున్నామన్నారు.

ఎన్నికలకు ముందు అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వెంటనే న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఎం తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ విషయంలో ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

బాధితులకు రంజిత్ కుమార్ పరామర్శ



నవతెలంగాణ-మల్దకల్

మండల పరిధిలోని సద్దనోనిపల్లి గ్రామానికి చెందిన గౌండ్ల ఆంజనేయులు పక్షవాతానికి గురయ్యారు. అలాగే తిరుమలేష్ కడుపు నొప్పి కారణంగా ఆపరేషన్ జరగడంతో ఇరువురిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు లవన్న, విష్ణు రంగస్వామి, సర్వేష్, రమేష్ గొర్ల తిమ్మప్ప, సత్యం, కురుమన్న రామకృష్ణ, పేగుల రాము, రామకృష్ణ, రాధ, శేషు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-మల్దకల్

మండల పరిధిలోని నీలిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెంకటన్న తండ్రి నల్లన్న మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, గుడ్డెందొడ్డి నర్సింహులు, ధరూర్ రవి, పాల్వాయి అయ్యప్ప, ఉల్వా నర్సింహులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పింఛన్‌లను పెంచి అమలు చేయాలి

నవతెలంగాణ-మరికల్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌లను పెంచి అమలు చేయాలని పింఛన్ దారులు కోరారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలో వయో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు గ్రామ సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, కార్యదర్శి షణ్ముఖం ఆధ్వర్యంలో మరికల్ పోస్ట్ ఆఫీస్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ, షణ్ముఖం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను మంజూరు, చేయాలని డిమాండ్ చేశారు. రూ.2వేల పింఛన్‌లను రూ.4వేలకు, రూ.4వేల పింఛన్‌లను రూ.6వేలకు పెంచాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయకపోవడం విచారకరమన్నారు. వెంటనే పింఛన్‌ను పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీ.రాజన్న, ఏ.ఆంజనేయులు, జై.భారతి, అబ్దుల్, అంతమ్మ, చంద్రమ్మ, చంద్రప్ప, తిరుపతమ్మ, కమలమ్మ, లక్ష్మీ, ఖాసీంబి, బాలమ్మ, భాగ్యమ్మ, కిందికేరి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



జనహృదయనేత జనుంపల్లి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఊరుకొండ

ప్రజల పక్షాన నిలబడి ప్రజల సంక్షేమ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే జన హృదయ నేత.. జడ్చర్ల శాసనసభ్యులు జనుపల్లి అనిరుధ్ రెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ప్రజల సంక్షేమ కోసం పోరాటం చేసే నాయకులు పదికాలాలపాటు చల్లగా ఉండాలని వెంకటయ్య గౌడ్ ఆకాక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన..

దుండగులను అరెస్టు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు

నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్‌లో కేవీపీఎస్ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధాన ఉపాధ్యాయుడు కే.రాములు పై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని పాఠశాలకు రావడం అతని చూడక కాలు తగలడంతో కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి భక్తులు వచ్చి విధి నిర్వహణలో ఉన్న ప్రధానోపాధ్యాయులు కే.రాములు పై దాడి చేశారు. అదేవిధంగా జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ అతని బట్టలు చించి దాడికి పాల్పడారు. అనంతరం అక్కడే పీఈటీ కోర్టు వేసుకొని ఆ ప్రజలందరి దాదాపు 50 మంది సమక్షంలో సభ్య సమాజం తలదించుకునేలా ప్రధానోపాధ్యాయుడిచే విద్యార్థి కాళ్లు మొక్కించారు. ఈ దాడి ఇది మతోన్మాదుల మనువాదుల దుశ్చర్య అన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్, గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీడియో ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సేవ్య నాయక్, లక్ష్మయ్య, రాము పాల్గొన్నారు.





వంగూరు : దళిత గజిటెడ్ హెడ్మాస్టర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి పులిజాల అశోక్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ హైస్కూల్లో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై మాలలో ఉన్న విద్యార్థికి కాలు తాకిందని మతోన్మాద దుండగులు ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసి మాలలో ఉన్న విద్యార్థిని కాళ్లు మొక్కించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ, ఇలాంటి ఘటనలు పురాణావతం కాకుండా జిల్లా కలెక్టర్, ఎస్సీ పాఠశాలను సందర్శించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం శ్రీనివాసులు, మల్లేష్, పరమేష్, డీవైఎఫ్ఐ నాయకులు పులిజాల సతీష్, చెన్నయ్య, పరుశరాములు, హరికృష్ణ తదితరులున్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో కేవీపీఎస్, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కే.రాములుపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పెంట్లవెల్లి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని పాఠశాలకు రావడం అతని చూడక కాలు తగలడంతో కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి భక్తులు వచ్చి విధి నిర్వహణలో ఉన్న ప్రధానోపాధ్యాయులు కే.రాములు పై దాడి చేశారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ అతని బట్టలు చించి వేసి దాడికి పాల్పడారు. అనంతరం అక్కడే పీఈటీ కోర్టు వేసి ఆ ప్రజలందరి దాదాపు 50మంది సమక్షంలో సభ్య సమాజం తలదించుకునేలా ప్రధానోపాధ్యాయుడి చేత విద్యార్థి కాళ్లు మొక్కించారు. ఇది మత ఉన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్యకు ఘటనకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్, సీఐటీయూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. లేనిచో ప్రజా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వీడియో ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిమ్మస్వామి, ఆదిలక్ష్మి, సరస్వతయ్య, భాను, బి.ఖాదర్, బి.గోవిందమ్మ, నారాయణ, లక్ష్మయ్య, సురేష్, చిట్టెమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.



హమాలీల రేట్లను పెంచి.. జీవోను విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం నాయక్



నవతెలంగాణ-కొల్లాపూర్

హమాలీల రేట్లను పెంపు చేసి జీవోలను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్ మండల కేంద్రంలో సివిల్ సప్లై, జీసీసీ హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జనవరి 1 నుంచి మెరుపు సమ్మెకు వెళ్తున్నామని తెలియజేస్తూ సివిల్ సప్లై గోదాం ఇన్‌ఛార్జి హనుమంతుకు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై, జీసీసీ హమాలి కార్మికుల ఎగుమతి, దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్‌తో ముగిసిందన్నారు. 2024-2025 సంవత్సరాలకు నూతన రేట్లను పెంచాలని కోరుతూ హమాలి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దాపలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికై పది నెలల తర్వాత అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి, దిగుమతి నూతన రేట్లను అమలు చేయాలని అన్నారు. ఈ హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు కావస్తున్న జరిగిన ఒప్పందం ప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదన్నారు. గత ఒప్పందాల సందర్భంలో చర్చలు జరిపిన తరువాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియాస్ అందించాలని డిమాండ్ చేశారు. గత ఒప్పందాలకు భిన్నంగా సంవత్సర కాలం గడిచిన నేటికీ హామాలీల సమస్యలపైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సమాజంలోని ఆర్థిక స్థలంగా నష్టపర్చడమే తప్పా మరొకటి కాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనియెడల ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎండి.బురాన్, గోపాల్, లక్ష్మణ్, కురుమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసే ఆలోచనను మానుకోవాలి

- తెలంగాణ మాల మేధావుల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసే ఆలోచనను విరమించుకోవాలని, లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడ్డుపరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ మాల మేధావుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య హెచ్చరించారు. మంగళవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు ఆయన ఆధ్వర్యంలో దాదాపు 100 మంది మాల మహానాడు నాయకులతో కలిసి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ భారత రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఆగస్టు 1వ తేదీన ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ చేయవ ద్దంటూ పలు డిమాండ్లతో సూచనలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, అంటరానితనం, కుల వివక్షతకు గురైన దళితులను ఒక షెడ్యూల్‌గా చేర్చి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అంటరానితనం కుల వివక్ష పోవాలనే దృఢ సంకల్పంతో 15శాతం రిజర్వేషన్‌ని కల్పించి షెడ్యూల్డ్ కులాలకు కొన్ని ప్రత్యేక హక్కులను కల్పించారని, దానివల్ల కొంతమంది విద్యా ఉద్యోగ రాజకీయపరంగా కొద్ది శాతం మాత్రమే చైతన్యమయ్యారని, ఇంకా చైతన్యం కావా ల్సిన కింది కులాలు చాలా ఉన్నాయని, అట్టి కింది కులాలను దృష్టిలో పెట్టుకొని వర్గీకరణ చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని కమిషనర్‌ను కోరారు.

అలాగే పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్‌ను 25శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం, కుల వివక్షత, రెండు గ్లాసుల పద్ధతి, దళితులను గుడిలోకి రానివ్వకపోవడం వంటి సాంఘిక దురా చారాలు నేటికీ కొనసాగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు కుల నిర్మూలన కోసం, కుల వివక్షత పోగొట్టడానికి ఎలాంటి కఠినమైన చర్యలు కానీ ప్రత్యేక కఠినమైన చట్టాలు కానీ తీసుకోకపో వడం వల్లే ఇంకా అసమానతలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కులాలలోని మాదిగ కులానికి చెందిన మందకృష్ణ మాదిగ మనువాద అగ్రకుల భావజాలాలు గల రాజకీయ పార్టీల నాయకుల మాటలు నమ్మి వారి ఎత్తుగడలకు బలి పశువుగా మారి, ఎస్సీ వర్గీకరణ చేయాలనే నినాదం చేస్తున్నారని, వాస్తవానికి ఎస్సీ వర్గీకరణ కావాలని 59 ఎస్సీ కులాలలో మందకృష్ణ తప్ప మరే ఇతర మాదిగ మేధావులు, కులాలు అంగీకరించడం లేదన్నారు. మందకృష్ణ చేసే వర్గీకరణ విచ్ఛిన్నాన్ని మాదిగలే అడ్డుకుంటారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఇలాగే మొండిగా వ్యవహరించి వర్గీకరణ చేయాలనుకుంటే దేశవ్యాప్తంగా తీవ్రమైన ప్రతిఘ టన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ దూర దృష్టితో 341 ఆర్టికల్‌ను పొందుపరిచారని, కేవలం ఎస్సీలను విభజించాలంటే 341 ఆర్టికల్ సవరణ చేసే హక్కు పార్లమెంటుకే సాధ్యమవుతుందన్నారు. గతంలో మాల-మాదిగలపై దాడులు జరిగితే ఉమ్మడిగా కలిసి ఎదుర్కొన్న సంఘటనలుగా కోకొల్లలుగా ఉన్నాయని, అది జీర్ణించుకోలేని అగ్రకుల మనువాద పెత్తందారులు మాల-మాదిగల మధ్య వర్గీకరణ చిచ్చు పెట్టారని ఆరోపించారు. మాల మేధావుల సమైక్య తరపున తమరి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వర్గీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని తెలియజేస్తు న్నామన్నారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ శంకరయ్య, జెట్టి వెంకటేష్, సుధాకర్, క్రాంతి కుమార్, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.



పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, సాగు భూములు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ జయంతికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలంలోని జటప్రోలు, గోప్లాపూర్, యంగంపల్లి తండా, సింగవరం, పెంట్లవెల్లి గ్రామాల్లో ఉన్న ఇండ్ల స్థలాలు, సాగు భూములను పేదలకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఇంటింటి సర్వే నిర్వహించి పేదలను గుర్తించిందన్నారు. గ్రామాల్లో ఇండ్ల స్థలాలు, సాగు భూమిలేని పేదలు ఎంతోమంది దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి సాగుభూములను పంచుతామని వాగ్దానం చేసిందని, నేటికీ అవి పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఏరు దాటక ముందు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా బీజేపీ, కాంగ్రెస్, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. 78ఏళ్ల స్వాతంత్ర కాలంలో పేదలు ఇళ్ల స్థలం కావాలి, సాగుభూమి కావాలని అడుగుతుంటే కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు సంపన్నవర్గాలకు ఊడిగం చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలందరికీ భూములు పంచకుంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో పేదలందర్నీ సమీకరించి పెద్ద ఎత్తున భూ పోరాటాలు నిర్వహించి పేదలకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.హనుమంతు, ఎం.తిమ్మస్వామి, డి.ఆదిలక్ష్మి ప్రమీల, సురేష్, బి.లక్ష్మి, ఖాదర్, బి.పసుపుల లక్ష్మి గోవిందమ్మ, చిట్టెమ్మ, మహేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఐక్యత సమతా భావాన్ని పెంపొందించుకోవాలి

- త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

నవతెలంగాణ-తెలకపల్లి

విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా ఐక్యత, సమతా భావాన్ని పెంపొందించుకోవాలని శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి భారతీయ సంస్కృతి, వైదిక విజ్ఞానం, ఆధునిక విద్య వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజజీవితంలో మనిషి జీవన విధానంలో గల ఆచారాలలో అంతర్లీనంగా దాగి వున్న సైన్స్‌ను తెలియపరుస్తూ టెక్నాలజీ ఆవశ్యకతను వివరించారు. సహకారం, దేశభక్తి కలిగి ఉండి భారతదేశ వైభవాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో విద్యార్థుల పాత్ర ప్రముఖమైందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలగౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, వికాస తరంగిణి బాధ్యులు శివ ప్రసాద్, కొండలు, శ్రీరామ్, మొగిలి నిరంజన్, కళ్యాణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వింటర్ ఫెస్ట్ వేడుకలు

నవతెలంగాణ-అలంపూర్

అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో వింటర్ ఫెస్ట్ వేడుకలు మూడు రోజుల కొనసాగాయి. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున ఇంగ్లీష్ నైట్, రెండవ రోజున ఫన్ గేమ్స్ నిర్వహించారు. వింటర్ ఫెస్ట్ కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం ఫ్యాషన్ షో, హూప్ డ్యాన్స్, పిరమిడ్స్ వంటి వినూత్న కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ కేఎన్‌వీ. రవి ప్రకాశ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల నైపుణ్యాలను అభినందించారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించడం వల్ల విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఆయా రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం నిర్వహించిన క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ కేఎన్‌వీ.రవి ప్రకాశ్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. మంగళవారం అయిజ మండల కేంద్రంలోని భూంపురం జెడ్.పీ.హెచ్.ఎస్‌ను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మాట్లా డుతూ జెడ్పీహెచ్ఎస్‌లో ఇంతవరకు బాలురకు టాయిలెట్ రూమ్స్ లేకపో వడం వల్ల ఇబ్బందులకు గురి గురివుతున్నారన్నారు.వండిన అన్నం రుచి కరంగా లేదన్నారు. వాటర్ సదుపాయం, వాటర్ కనెక్షన్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలల నుంచి వంట వండే వారికి జీతాలు, సరుకులకు డబ్బులు రావటం లేదని ఆవేదన చెందుతున్నారన్నారు. తక్షణమే మధ్యాహ్న భోజనంలో పనిచేసే వారికి జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల జీతాలు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి , మాధవ్, రమేష, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

- యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగస్వామి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేటు కోచింగ్ సెంటర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విద్యార్థులకు కోచింగ్ ఇస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కోచింగ్ సెంటర్లను గోదాంలోనూ మూడో అంతస్తులను కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఫేక్ బోనఫైడ్లు సృష్టించి విద్యార్థులను పరీక్షలకు రాయిస్తున్నారని అన్నారు. ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.20 నుంచి 30 వేల వరకు ఫీజు వసూలు చేస్తూ సరైన సౌకర్యాలు కూడా కల్పించక పోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కోచింగ్ సెంటర్లు నడుపుతూ అందులోని హాస్టల్ ను ఏర్పాటు చేసి విద్యార్థులను ఒక్కొక్కగదిలోనే బంధించి చదువు పేరుతో విద్యార్థులను మానసిక శారీరకంగా హింసకు గురి చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరు ద్ధంగా నడుస్తున్న ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నరేష్ , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నీ ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా ఓపన్ టు అల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్. తిరుమలేష్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జమ్మిచేడు ఆనంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంగడి మౌలాలీగౌడ్ , కాంగ్రెస్ నాయకులు బలిగేర కృష్ణ రెడ్డి , బలిగేర బజారి, జగ దీష్, వీ. నరసింహ, భాస్కర్, పాల్గొని రిబ్బన్ కట్‌చేసి టాస్ వేసి తుంగ భద్ర టీం వర్సెస్ మాచర్లల టీంల మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్. తిరుమలేష్ మాట్లాడుతూ క్రీడలు యువతకి స్ఫూర్తి దాయకంగా తీసుకోవాలన్నారు. శరీర దారుఢ్యానికి ఎంతో ఉపయోగప డుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల లక్ష్మణ్ , యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గద్వాల, ఎంజి. నర్సింహులు ఎం ఆర్పీఎస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు వీ.సురేష్, టీ.రవికుమార్, కేపీ భారత్, హెచ్ కే. డేవిడ్, బీ.రమేష్, కేపీ. అగస్టిన్, ఎస్.రాజు, ఎస్.వినోద్, ఏ.ప్రవీణ్, ఎం.రమేష్, కేపీ .వంశి, గ్రామ పెద్దలు సాకే ముక్కరయ్య, ఎం.నరసిములు, కే.తిక్కన్న, వై.జంబయ్య, సునందు, టీ.భీమన్న, బీ.నరసిములు, యువత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్లో .. న్యూ ఇయర్ వేడుకలు



నవతెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి స్కూల్‌లో నూతన సంవత్సరం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా ఆటలు , కల్చరల్ యాక్టీవ్స్‌లో కూడా రాణించాలని తల్లిదండ్రులు వారి పిల్లలకి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోస్, సర్టిఫికెట్స్ , మెడల్స్‌లతో పాటు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించడం వలన వారికి స్పోర్ట్స్ కోట కింద ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో సీట్లు సాధించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వాలీబాల్ టోర్నీ

నవతెలంగాణ - మల్దకల్

క్రిస్మస్ పండగ సందర్భంగా మండలంలోని కుర్తిరావల్ చెరువు గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. అయితే మొదటి బహుమతి విజేతకు ఆనంద్ రూ.3016లు తన తండ్రి జార్జి జ్ఞాపకార్థం అందించనున్నట్లు పేర్కొన్నారు. 2వ బహుమతి కృష్ణ రూ.2016లు ఇవ్వనున్నారు. గ్రామ పెద్దలు , యువత, విద్యార్థులు, బహుమతులకు అందించేందుకు ముందుకు వచ్చిన ందుకు వారికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.



ఆకస్మికంగా పాఠశాలల తనిఖీ



నవతెలంగాణ - మల్దకల్

మండలంలో మద్దెలబండ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, మద్దెల బండ తండా ప్రాథమిక పాఠశాల , ఎల్లంబండ తండా ప్రాథమిక పాఠశాలలను మంగళ వారం ఎంఈఓ సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లా డుతూ ఉపాధ్యాయుల బోధ నను ,విద్యార్థుల అభ్యాసనను పరిశీలించి ఉపాధ్యా యులకు తగు సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాఠశాలకు ప్రార్థనా సమయానికి ప్రతిరోజు హాజరుకావాలని, ముందస్తు అనుమతి పొందిన తరువాతనే సెలవులను ఉపయోగించుకోవాలని, లేనిచో శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బడిమానేసిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను బడికి రప్పించే ఏర్పాట్లు చేయవలసిందిగా సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించి తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని, వారానికి మూడు గుడ్లు విద్యార్థులకు అందించాలని చెప్పారు.

నేటి నుంచి హమాలీల సమ్మె : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ పౌరసరాఫరా సంస్థలో పనిచేస్తున్న హమాలీలకు 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎగుమతి, దిగుమతి రేట్ల పెంపుపై తేదీ 03/10/2024న జరిగిన ఒప్పందం ప్రకారం తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. రేపటి నుంచి తలపెట్టిన సమ్మెకు సహ కరించాలని జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ వెంకట స్వామి, వీవీ నరసింహ మంగళవారం సివిల్ సప్లై జిల్లా మేనేజర్ విమలకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ ముగిసిందని , నూతన రేట్లను పెం చాలని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి దశలవారీగా తీసుకెళ్లామని అన్నారు . ఈ సందర్భంగా నూతన రేట్లు, తదితర సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి ఎగుమతి, దిగుమతి నూతన రేట్లు పెంచారని అన్నారు. పెరిగిన రేట్లను 2024 జనవరి నుంచి అమలు చేస్తామని ,ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని మహిళా స్వీపర్లకు గోదాముల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలపై అదనంగా అందజేస్తామని, యూనిఫామ్ స్టిచ్చింగ్ తదితర అనేక హామీలను ఇచ్చిందని తెలిపారు. హామీలను వారం రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు కావస్తున్న ఇప్పటివరకు జీవో విడుదల చేయలేదని అన్నారు . గత ఒప్పం దాల సందర్భంలో చర్చలు జరిగిన తర్వాత వెంటనే జీవో విడు దల చేసి పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ అందించడం జరిగిందన్నారు. ఈ సారి మాత్రం ప్రభుత్వం కార్మిక వర్గం పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల అనుసరిస్తున్న బాధ్య తారాహిత్య విధానాలను వ్యతిరేకిస్తూ బుధవారం నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని అన్నారు జిల్లా అధికార యంత్రాంగం కార్మికులపై ఎలాంటి ఒత్తిడీ చేయవద్దని, హామీల అమ లుకు, హక్కులకోసం ఉద్యమిస్తున్న కార్మికులకు సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బీ. సవారి , ఉపా ధ్యక్షులు శివకృష్ణ , సహాయ కార్యదర్శి రఫీ , కార్మికులు భీముడు , రసాక్, అలిపిరి వీరేష్ , యూసుఫ్ , నరసింహ , మద్దిలేటి , వివిధ స్టాక్ పాయింట్ల కార్మికులు పాల్గొన్నారు.



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

యువత మాదకద్రవ్యాల బారీన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, వాటి దుష్ప్రభావాలపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వైపు విద్యార్థులు ఆకర్షితులు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని ఆదేశించారు. పాఠశాలలో పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలనపై చర్చించాలని సూచించారు. మారుమూల గ్రామాలు, బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించా లన్నారు. గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నేటి యువతపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, తప్పుడు దారులలో వెళ్లకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, డీడబ్లూఓ సునంద, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గణపతి రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపర్చాలని వినతి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను, స్టాఫ్ లను వెంటనే భర్తీ చేయాలని, రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ప్రగతిశీల మహిళా సంఘం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయ ప్రోగ్రాం అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తుందని, ఇదే అదునుగా చూసుకుని ప్రైవేట్ ఆస్పత్రి వారు టెస్టుల పేరుతో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది. దాంతో నిరు పేద సామాన్య ప్రజలు అటు ప్రభుత్వ ఆసుపత్రికి పోలేక ఇటు ప్రైవేట్ ఆస్పత్రికి పోలేక మధ్యలో ప్రాణాలు విడుస్తున్న సంఘటనలు ఎన్నో జరుగుచున్నవి. జిల్లా వైద్య యంత్రాంగం డిఎంహెచ్ఓ స్పందించి ప్రైవేట్ ఆస్పత్రుల మీద పర్యవేక్షణ చేయాలని, టెస్టుల పేరుతో అధిక ఫీజులను వసూలు చేస్తున్న ఆస్పత్రుల మీద చర్యలు తీసుకోవాలన్నారు. కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు. మంజుల. సత్యమ్మ స్వర్ణ , పీవైఎల్ జిల్లా నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

- ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్



నవతెలంగాణ - నారాయణ పేట

డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉం డాలని ఎంటిఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ సూచించారు. మంగళవారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎంటిఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎంటిఓ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వ ర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరం తరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని, సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాహనాల మెకానిజం పై పూర్తి అవగా హన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్‌లో ఉంచుకోవాలన్నారు. సమ యానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికా రులకు వాహనాన్ని అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. వాహనాన్ని నడిపించే సమ యంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ యూని ఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల మెకా నిజంపై డ్రైవ ర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్‌కంట్రోల్‌రూమ్‌సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు

- అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్‌హక్



నవతెలంగాణ - నారాయణపేట

డిసెంబర్ 31ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలాలతో పలు ప్రదేశాలలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారని అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా జిల్లా కేంద్ర ంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పార్సెల్ సర్వీసెస్ లో, కొరియర్ సెంటర్లలో, పాన్ షాప్ లలో, బస్టాండ్ లో, బార్స్, లాడ్జీలలో తనిఖీలు నిర్వహించడం జరిగిం దని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అదనపు ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ ఆంజనేయులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీజేపీ క్యాంప్‌లోనే కోర్టు సముదాయాన్ని నిర్మించాలి

- సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్



నవతెలంగాణ - ధరూర్

పీజేపీ క్యాంప్‌లో కోర్టు నిర్మించాలని సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. గద్వాల్ జిల్లాలో గత 14 రోజులుగా జరుగుతున్న న్యాయవాదుల ధర్నాకు మంగళవారం సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సామజిక విప్లవకారుడు మాట్లాడుతూ ప్రజలు, కక్షిదారుల అభిప్రాయం మేరకు.. కోర్టును గద్వాల్ పట్టణంలోనే నిర్మించాలని, ప్రజలకు సౌకర్య వంతంగా ఉంటు ందని అన్నారు. పుటన్‌పల్లిలో కోర్టు నిర్మిస్తే కక్షిదా రులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. దీంతో గద్వాల పట్టణం లోనే నూతన కోర్టు నిర్మించాలని కోరారు. రవాణా సౌకర్యానికి బస్టాండ్, ఎమర్జెన్సీ కి ప్రభుత్వ ఆస్పత్రి దగ్గరలో ఉంటాయని అ న్నారు. పీజేపీ క్యాంప్‌లో కోర్టు భవన సముదాయాన్ని నిర్మించడంతో ప్రజలకు అనుకూలంగా ఉంటుందని, పీజేపీ క్యాంప్ లోనే నూతన కోర్టు భవన నిర్మాణం చేపట్టేవిధంగా కలెక్టర్ నిర్ణయం తీసుకోవాలని కోరారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలోని పీస్ ఏంజెల్స్ హై స్కూల్లో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళ వారం ఎంఈఓ మనోరంజని ఆవిష్క రిం చారు. ఈ సందర్భంగా కరెస్పాం డెంట్ మల్లేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాల యాజమాన్యం తరఫున నూతన సంవత్సర క్యాలెండర్‌ను మరికల్ మండల కేంద్రంలోని, మా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణకు వచ్చిన ఎంఈఓ మనోరంజనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కే. తిరుపతయ్య, ప్రిన్సిపాల్ రఘు జీవన్, , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

- ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో జెడ్ పీ హెచ్ ఎస్‌లో ఎస్సే సోషల్ స్టడీస్‌గా విధులు నిర్వహిస్తున్న కే ఇక్బాల్ పదవి విరమణ కార్యక్రమాన్ని స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్ల తో పాటు సహచర ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయనకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని, వివిధ పాఠశా లల్లో పనిచేస్తూ బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి, వివిధ స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ పేదరిక నిర్మూలనకు సమాజంలో నెలకొన్న సాంఘిక రుగ్మతలు అయినా బాల్య వివాహాలు , బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ఇక్బాల్ నిరంతరంగా కృషి చేశారని అన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సమాజ సేవకు వినియోగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఘు , పట్నం నవీన్ కుమార్, సూరయ్య , బతు కయ్య , సుధాకర్ ,తెలుగు ఆంజనేయులు ,జీ. ఆంజనేయులు , దేవప్ప, సుల్తానా, పీడీ నిర్మల దేవిలతో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాం బాబు, పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు డీ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు.. కొండాపూర్ గిరిజన గురుకులం విద్యార్థి



నవతెలంగాణ - ధన్వాడ

ఈనెల 28 నుండి 31 వరకు తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలోని ఆర్ఎంకె ఇండోర్ స్టేడియంలో జరిగిన 30వ జాతీయస్థాయి సబ్ జూనియర్ నెట్బాల్ బాల,బాలికల పోటీలకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో పదవ తరగతి చదువుతున్న శ్రీనివాస్ ప్రతిభ కనబర్చినట్లు నెట్ బాల్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపాల్ రాజారాం , పీడీ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు తరపున పాల్గొని కాంస్య పథకం సిల్వర్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి ఎంపిక పట్ల కొండాపూర్ గిరిజన గురుకులం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , సాంబయ్య నాయక్ , ఆంజనేయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.